RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 353 | మంగళవారం 7 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా

6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

వార్త 2లో

# కాల్పుల విరమణ ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఇరాన్, యూఎస్ఏ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సి యోస్ ఒక కథనాన్ని ప్రచురించింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది.ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకి స్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.



వార్త 2లో

### ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ... ఐఆర్‌జీసీ

## ఇంటెలిజెన్స్ చీఫ్ హతం



ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్( ంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్ లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి.

వార్త 2లో



2

## రాష్ట్రపతి భవన్‌కు చేరిన.. అమరావతి చటబద్ధత బిల్లు..

### బంజారా నాయకులతో కల్వకుంట్ల

## కవిత భేటీ.. మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి..

ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా నేడు (సోమవారం) బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు.



వార్త 2లో



2

## మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ.. తీర్పు వాయిదా వేసిన కోర్టు

### మావోయిస్ట్ పార్టీ కీలక నేత

## సోది కేశాలు లొంగుబాటు

2



## టెహ్రాన్ పై అమెరికా దాడి: 13 మంది మృతి

టెహ్రాన్:

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేస్తోంది. టెహ్రాన్‌లోని జనావాసాలపై క్షిపణి దాడులు చేయడంతో 13 మంది చనిపోయమారు. మృతులలో ఆరుగురు చిన్నారులు ఉన్నారు. టెహ్రాన్‌లోని షరీఫ్ యూనివర్సిటీపైనా దాడులు చేశారు. యుద్ధ కారణంగా విద్యార్థులకు ఆన్ లైన్ క్లాసులు ఏర్పాటు చేశామన్నారు. మృతులు సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది. ఇరాన్ పై అమెరికా భీకర దాడులు చేయడంతో సహజవాయువు సరఫరా చేసే పైప్ లైన్లు ధ్వంసమయ్యాయి. హార్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. 48 గంటల్లో హార్మూజ్ జలసంధి తెరవకపోతే ఇరాన్ లో విద్యుత్ కేంద్రాలు, వంతెనలపై భీకర దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించిన విషయం విధితమే. కువైట్ పై ఇరాన్ డ్రోన్లతో దాడి చేయడంతో విద్యుత్ కేంద్రం, షువైక్ చమురు సెక్టార్, పెట్రో కెమికల్ స్థావరం పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే.

### రేవంత్ ప్రభుత్వం అంతా

## భూముల చుట్టూ తిరుగుతుంది: హరీష్ రావు

2 లో..

లక్షలాది మంది రైతుల భవిష్యత్తు మార్కెట్ పై ఆధారపడి ఉందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. మార్కెట్ భూసేకరణ కోసం మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని అన్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ ను హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, నేతలు సందర్శించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హయాంలోనే నోటిఫై చేశామని తెలియజేశారు.



# పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం

ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా

6 నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలు

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

లాస్‌పేట్: అన్వేషనేత్రం ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరి కి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. లాస్‌పేట్‌లో సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చేరిలో నకలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు. అన్ని కాంటాక్టుల్లోనూ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తీసుకుంటున్న వ్యవ హారం అందరికీ తెలిసిందేనని, ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్‌గా మారిందని రాహు ల్ విమర్శించారు. ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. కాగా, 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కాల్పుల విరమణ ప్రతిపాదనలను పరిశీలిస్తున్న ఇరాన్, యూఎస్ఏ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సియోస్ (ూఇఅశీం) ఒక కథనాన్ని ప్రచురించింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది.ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, యూఎస్ ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఓ కథనంలో పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖా మంత్రితో కూడా ఆసిమ్ మునీర్ కాల్పుల విరమణపై చర్చిస్తున్నట్టు పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒత్తిడులు, తుది గడువులను సహించేది లేదని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట్లో ఇరాన్‌కు ఏప్రిల్ 6ను డెడ్‌లైన్‌గా విధించారు. హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో నరకం కనిపిస్తుందని ఇష్టారీతిన తిడుతూ డెడ్‌లైన్‌కు ఒక రోజు ముందు ట్రంప్ ఓ పోస్టు పెట్టారు. ఈ తుది గడువును మరో 20 గంటల మేర పొడిగిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చింది.

# ఇరాన్‌కు మరో గట్టి దెబ్బ... ఐఆర్‌జీసీ ఇంటెలిజెన్స్ చీఫ్ హతం

టెహ్రాన్:అన్వేషనేత్రం ప్రతినిధి

ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్( ంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి.అమెరికన్-జియోనిస్ట్ శత్రువు తెల్లవారుజామున జరిపిన క్రిమినల్ టెర్రరిస్ట్ దాడిలో తమ ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మజీద్ ఖాదేమీ మరణించారని, ఆయన తన ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక వ్యక్తి అని ఐఆర్‌జీసీ వెల్లడించింది. గత ఏడాది జూన్ 12న ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో జనరల్ మమహ్మద్ కజేమీ మరణించడంతో ఆయన స్థానంలో మజీద్ ఖాదేమీ బాధ్యతలు చేపట్టారు.

## 25 మంది మృతి

ఇజ్రాయెల్-అమెరికా సోమవారంనాడు జరిపిన భారీ దాడుల్లో 25 మందికి పైగా మరణించారు. ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ పొరుగుదేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు జరిపింది. ఫిబ్రవరి 28 ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించడంతో ఆ దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. అనంతరం ఇరాన్ అత్యున్నత భద్రతాధికారి అలీ లారీజాన్ మరణం ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ అయింది. మార్చి 17న నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్, ఆయన కుటుంబ సభ్యులను అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త బలగాలు మట్టుబెట్టాయి. అమెరికా-ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్రమైంది. ఈనెల 6లోగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని, లేదంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. గడువు ముగుస్తుండటంతో ఇదే చివరి అవకాశం అంటూ ట్రంప్ మరో రోజు గడువును పొడిగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు.

# బంజారా నాయకులతో కల్వకుంట్ల కవిత భేటీ.. మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా నేడు (సోమవారం) బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాదపూర్వకంగా వారితో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

# రేవంత్ ప్రభుత్వం అంతా భూముల చుట్టూ తిరుగుతుంది: హరీష్ రావు

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

లక్షలాది మంది రైతుల భవిష్యత్తు మార్కెట్ పై ఆధారపడి ఉందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. మార్కెట్ భూసేకరణ కోసం మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఎంతో కష్టపడ్డారని అన్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ ను హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, నేతలు సందర్శించారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో ఫ్రూట్ మార్కెట్ కట్టాలని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని, మార్కెట్ స్థలాన్ని బిఆర్ఎస్ హయాంలోనే నోటిఫై చేశామని తెలియజేశారు. మార్కెట్ నిర్మాణం కోసం రూ.350 కోట్ల నిధులు బ్యాంక్ ఎకౌంట్లో వేశామని, విదేశాల్లో అధ్యయనం చేసి మార్కెట్ కోసం అద్భుతమైన డిజైన్ ప్లాన్ చేశామని అన్నారు. రూ.1000 కోట్ల అంచనాలతో డిపిఆర్ రూపొందించామని హరీష్ రావు పేర్కొన్నారు. మార్కెట్ కడితే ఎంతో మంది రైతులు బాగుపడతారని, సిఎం రేవంత్ రెడ్డి దిల్ భూములలో మార్కెట్ కేటాయిస్తా అంటున్నారని మండిపడ్డారు. దిల్ భూములలో ఎపికి వాటా ఉందని కోర్టు లో కేసు వేశారని, దిల్ భూముల పేరు చెప్పి ఇక్కడ భూమి కొట్లేయాలని కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టుల్లో ఉన్నభూమి వచ్చేదెప్పుడు మార్కెట్ కట్టేదెప్పుడని ప్రశ్నించారు. ప్రాసెసింగ్ యూనిట్ కోసం కావాలంటే దిల్ భూములు కేటాయించాలని, అంతర్జాతీయ స్థాయలో కోహెడలో మార్కెట్ నిర్మించాల్సిందేనని అన్నారు. మార్కెట్ యార్డ్ భూములపై కూడా రేవంత్ కన్నుపడిందని, మార్కెట్ కోసం స్థలాన్ని నోటిఫై చేసి నిధులు కూడా కేటాయించామని అన్నారు. రేవంత్ కు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే ఇక్కడే మార్కెట్ నిర్మించి ఇవ్వాలని సూచించారు. దళారుల కోసం రేవంత్ ఆరాటపడితే బిఆర్ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. లక్షలాది రైతుల భవిష్యత్ కోసం బిఆర్ఎస్ పోరాడుతుందని, రేవంత్ ప్రభుత్వం అంతా భూముల చుట్టూ తిరుగుతుందని అన్నారు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టారని, భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టి రైతుల ఉసురు తీస్తున్నారని, దేవుడు పేరు చెప్పి కూడా భూములు కబ్జా చేస్తున్నారని ధ్వజమెత్తారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోహెడలో మార్కెట్ కోసం పోరాడాలని హరీష్ రావు కోరారు.

# మావోయిస్ట్ పార్టీ కీలక నేత సోది కేశాలు లొంగుబాటు

హైదరాబాద్,

మావోయిస్టు పార్టీ కీలక నేత పీఎల్‌జీఏ డిప్యూటీ కమాండర్ సోది కేశాలు అలియాస్ మల్లా లొంగిపోయారు. ఆదివారం మల్లాతో పాటు 30 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొం గిపోయారు. ఏకే 47తో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేశారు. ఈ లొంగుబాటును అధికారులు అతి త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

## డెడ్‌లైన్ ముగిసింది..

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మావోయిస్టులకు విధించిన డెడ్‌లైన్ మార్చి 31వ తేదీతో ముగిసింది. అమిత్‌షా వార్నింగ్ నేపథ్యంలో పెద్ద ఎత్తున మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఏపీ, తెలంగాణలకు చెందిన ఎంతో మంది కీలక నేతలు ఉన్నారు. ఇకపై ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని వారు చెప్పారు. జీవితాంతం ప్రజా ఉద్యమాలకే అంకితమని లొంగిపోయిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సత్తన్న అలియాస్ సంగ్రామ్ అన్నారు. గతంలో లాగా మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్ళే ఆలోచన లేదని, ప్రజా సమస్యల సాధన కోసమే తన జీవితం అంకితమన్నారు.

# ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం అజిత్ జోగి కుమారుడికి జీవిత ఖైదు

ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి అజిత్ జోగి కుమారుడు అమిత్ జోగికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 21 ఏళ్ల నాటి రామావతార్ జగ్గీ హత్య కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు జీవిత ఖైదు విధించింది. ట్రయల్ కోర్టు ఇచ్చిన నిర్దోషి తీర్పును కొట్టివేస్తూ ఈ సంచలన తీర్పును వెలువరించింది. అయితే, హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ అమిత్ జోగి సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.2003 జూన్ 4న రాయ్‌పూర్‌లో ఎన్సీపీ నేత రామావతార్ జగ్గీ హత్యకు గురయ్యారు. అప్పట్లో అమిత్ జోగి తండ్రి అజిత్ జోగి ముఖ్యమంత్రిగా ఉన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు జరిగిన ఈ హత్య, రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. ఈ కేసులో 2007లో ట్రయల్ కోర్టు, సాక్ష్యాలు సరిగా లేవంటూ అమిత్ జోగిని నిర్దోషిగా విడుదల చేసింది. దీనిపై సీబీఐ పట్టువదలకుండా న్యాయపోరాటం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేసును పునర్విచారించిన హైకోర్టు, మార్చి 2న అమిత్ జోగిని దోషిగా తేల్చింది. "ఈ హత్య కుట్రకు అమిత్ జోగినే సూత్రధారి. అప్పటి ముఖ్యమంత్రి కుమారుడిగా ఆయన తన హోదాను ఉపయోగించుకున్నారు" అని హైకోర్టు తన తీర్పులో తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ట్రయల్ కోర్టు



తీర్పు చట్టవిరుద్ధమని, వాస్తవాలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో అమిత్ జోగి సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ఏప్రిల్ 20లోగా అప్పీల్ దాఖలు చేయాలని ధర్మాసనం సూచించింది. అన్ని అంశాలను కలిపి విచారించి తుది తీర్పు ఇస్తామని పేర్కొంది. దీంతో ఈ కేసులో సర్వోన్నత న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# రాష్ట్రపతి భవన్‌కు చేరిన.. అమరావతి చటబద్ధత బిల్లు..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది.అమరావతి చట్టబద్ధతపై పార్లమెంట్‌లో అత్యంత కీలకమైన ఘట్టం ముగిసింది. లోక్ సభ, రాజ్య సభలో సుమారు ఐదు గంటల పాటు ఈ బిల్లుపై చర్చ జరిగింది. వివిధ పార్టీల సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయగా.. కేంద్ర ప్రభుత్వం బిల్లు ప్రాధాన్యాన్ని వివరించింది. చర్చ అనంతరం ఎలాంటి సవరణలు లేకుండా ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యాగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

# శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై ఆగిన విమానం

హైదరాబాద్:

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై విమానం ఆగింది. రాయపూర్ వెళ్లాల్సిన విమానం ఒక్కసారిగా రన్‌వేపై నిలిచిపోయింది. దీంతో విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కావాల్సిన 2 విమానాలు గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. టేక్ ఆఫ్ కావాల్సిన మరో మూడు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.



# మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ.. తీర్పు వాయిదా వేసిన కోర్టు

హైదరాబాద్,

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో నిందితుల కస్టడీ, బెయిల్ పిటిషన్లపై సోమవారం ఉప్పరపల్లి కోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో తీర్పును మంగళవారానికి కోర్టు వాయిదా వేసింది. సోమవారం ఉప్పరపల్లి కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులో ముగ్గురు నిందితులు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టు దృష్టికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీసుకెళ్లారు.ఈ డ్రగ్స్ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఈ నిందితులను మరో 5 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. మరోవైపు పోలీసుల కస్టడీకి పూర్తిగా సహకరించారని.. వారికి బెయిల్ మంజూరు చేయాలని నిందితుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇప్పటికే నిందితులను రెండు సార్లు పోలీసులు కస్టడీకి తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అందువల్ల మరోసారి కస్టడీకి అవసరం లేదని కోర్టుకు తెలిపారు. ఇరువైపు వాదనలు విన్న ఉప్పరపల్లి కోర్టు.. తీర్పును రేపటికి వాయిదా వేసింది.



119 వ జయంతి బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో బాబు జగ్జీవన్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పిస్తూ పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేస్తున్న వీ = ్రా ా రాష్ట్ర కార్మిక అధ్యక్షులు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రావ్ పార్లమెంట్లో . దళితులకు 15% రిజర్వేషన్. కల్పించాలని డిమాండ్ చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అంతేకాకుండా కార్మిక శాఖ మంత్రిగా ఉన్నత స్థాయి పదవులు చేసి ఉప ప్రధాని మంత్రిగా చేసిన జగ్జీవన్ రావు గారు వారి ఆశయ సాధనకు మనమందరము ఏకమై అని ఆశయ గుణంగా ఉండాలని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# రూ. 225 కోట్లతో బాసర జ్ఞాన సరస్వతి ఆలయ సమగ్రాభివృద్ధి




పరిపాలన అనుమతులు జారీ చేసిన ప్రభుత్వం
అభివృద్ధి పనులకు ఈ నెల 6న శంకుస్థాపన చేయనున్న సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారు
ఆగమ శాస్త్రాన్ని అనుసరిస్తూ దశలవారీగా అభివృద్ధి
భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు




సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, కులరహిత సమాజ నిర్మాణం కోసం అలుపెరుగక కృషి చేసిన సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళులు!




# మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు

దేవరకద్ర నియోజకవర్గం : చిన్న చింతకుంట మండలం లాల్ కోట గ్రామంలో మహిళ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చిలుకటి సునీత నర్సింహులు గారు ఏర్పాటు చేసిన విజయ డెయిరీ తెలంగాణ పార్లర్ ను తెలంగాణ రాష్ట్ర డైరీ అభివృద్ధి సహకార సమాఖ్య (విజయ డైరీ)









చైర్మన్ శ్రీ. గుత్తా అమిత్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది అందులో భాగంగా మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నం.ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది. ఉచిత బస్ ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వారిని, ఆ బస్సులకు ఓనర్లుగా చేశాం.ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.కాంగ్రెస్



ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు కుట్టే కాంట్రాక్ట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించాం. అంతేకాక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని...మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నాం. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నం, పెద్దపెద్ద కార్పొరేట్లకే పరిమితమైన పరిమితం అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పగించాం.మన మండలం లో మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సల పరిశీలన పూర్తిచేశాం, త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం.మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకుని, మొదటి ఏడాదిలోనే మహిళ సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను ఇచ్చాం.అదేవిధంగా మూసాపేట్ మండల కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని పునర్ ప్రారంభించాలని విజయ డెయిరీ చైర్మన్ ను కోరిన ఎమ్మెల్యే గారు ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన శ్రీ. గుత్తా అమిత్ రెడ్డి గారు.అనంతరం విజయ డైరీ చైర్మన్ శ్రీ. గుత్తా అమిత్ రెడ్డి గారు మాట్లాడుతూ... రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి పెడితే ప్రతి నెల స్థిరమైన ఆదాయం వస్తుందని పేర్కొన్నారు.పాలమూరు జిల్లాలో విజయ డైరీ పాల సేకరణతో సమానంగా పాల అమ్మకాలను పెంచాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు సమాచారం

==========================



రేపు అనగా 07-04-2026 , మంగళవారం రోజున చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ×ఖూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న
మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్,నకిరేకల్ నియోజవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ వేముల వీరేశం గారు వారితో పాటు...చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద్ మోహన్ రెడ్డి గారు పళ్లు గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారు

==========================

పర్యటన వివరాలు:-

- ఉదయం 09:00 గంటలకు - వటిమర్తి గ్రామం- ఉదయం 09:30 గంటలకు - వనిపాకల గ్రామం - ఉదయం 10:00 గంటలకు - చిట్యాల పట్టణం
- ఉదయం 11:00 గంటలకు - పెద్ద కాపర్తి గ్రామం- ఉదయం 11:30 గంటలకు - అరేగూడెం గ్రామం- ఉదయం 12:00 గంటలకు - పిట్టంపల్లి గ్రామం
- ్నం 01:00 గంటలకు - వెలిమినేడు గ్రామం- మధ్యాహ్నం 01:30 గంటలకు - సుంకేనపల్లి గ్రామం- మధ్యాహ్నం 02:00 గంటలకు - గుండ్రంపల్లి గ్రామం
- సాయంత్రం 04:00 గంటలకు - తాళ్ల వెళ్లాంల గ్రామం- సాయంత్రం 04:30 గంటలకు - వెంబయి గ్రామం- సాయంత్రం 05:00 గంటలకు - ఎలికట్టే గ్రామం- సాయంత్రం 05:30 గంటలకు - నేరడ గ్రామంకావున ఆయా గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొనాలి అని మనవి.

......ఇట్లు......
మీ గుడిపాటి లక్ష్మీనరసింహ
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు -- చిట్యాల




ఎల్లారెడ్డి గూడెం ఐకేపీ సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న మన ప్రియతమా నాయకులు ప్రభుత్వ విప్ నకిరేకల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం అన్నగారికి స్వాగతం-సుస్వాగతం..

**మీ..నేతకాని కృష్ణయ్య,సర్పంచ్ చెరువుగట్టు**



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# స్వతంత్ర పాలస్తీనాతోనే!



మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం 1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%ౌ% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%ౌ% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%ౌ% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%ౌ% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%ౌ% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు


**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %కొరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝు౧% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారికి భారతరత్న అవార్డు ఇవ్వాలి-




లింగోజిగూడ ఆవరణలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ గారి 119 వ జయంతి కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏర్పుల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారు బీహార్ లోని భోజపూరి జిల్లా లోని అర్రా సమీపంలో చంద్వా ప్రాంతం లో చమర్ కులం లో జన్మించారు. వారిని బాబూజీ అని పిలుస్తారు. మొట్ట మొదటి భారత ఉప ప్రధాని గా పని చేసినారు,వారు స్వాతంత్ర సమరయోదుడు, సంఘశంస్కర్త, రాజకీయ వేత్త, 1935 సంవత్సరం లో అల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ను స్థాపించి దళితులు కి సమానత్వం కల్పించాలి అని వారు పోరాటం చేసారు. వారు 40సంవత్సరం నుండి వివిధ శాఖల మంత్రి పదవులు ను చేసిన ఉత్తమ పార్లమెంట్ అని వారు తెలిపారు. 1925 లోనే వారు పాఠశాలలో కుల వివక్షత గురి అవడం జరిగింది అని, 1940 క్విట్ ఇండియా, సత్యగ్రహం ఉద్యమం లో పాల్గొని జైలు కి వెళ్ళినాడు. యూరోపియన్ రెండవ ప్రపంచ యుద్ధం లో భారత్ మద్దతును ప్రశ్నించి జైలు కి వెళ్లిన యుద్ధం వీరుడు అని కొనియాడారు. వీరు 1946 లో నెహ్రు గారి తాత్కాలిక ప్రభుత్వం లో రైల్వే మంత్రి గా, కమ్యూనికేషన్, రవాణా మంత్రివర్యులు గా పనిచేసారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం లో కేంద్రం కార్మిక శాఖ, వ్యవసాయం శాఖ మంత్రి గా పనిచేసారు. 1969 లో కాంగ్రెస్ పార్టీ చిలిపోయినప్పుడు వారు అధ్యక్షులు గా పనిచేసారు. అత్యవసర పరిస్థితి లో ఇందిరా గాంధీ గారు మద్దతుగా నిలిచారు. 1971 ఇండో – పాక్ యుద్ధం సమయంలో రక్షణ మంత్రి గా పని చేసారు. బంగ్లాదేశ్ ఏర్పాటు కు సుగమం ఏర్పడింది. 1937 లో మొట్ట మొదటి సారిగా బీహార్ శాసనసభ్యులు గా ఎన్నికైనారు. 1977–1979 ప్రాంత లో భారత్ ఉప ప్రధాని గా కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీ మద్దతుతో పని చేసారు. 1938నుండి 1986 వరకు 40 సంవత్సరాలనుండి పార్లమెంట్ లో ప్రాతినిధ్యం వహించారు అని వారు తెలిపారు. 1973లో ఆంధ్రా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది అని, కేంద్రం ప్రభుత్వం వెంటనే వారి సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వాలి అని వారు డిమాండ్ చేసారు. బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎరుపుల నగేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేని యుగంధర్ మరియు దేవేందర్ శ్రీను శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాన్ ఇండియా సినిమా టికెట్ల కోసం ఎగబడుతున్న జనం అనుకునేరు!

## ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ కొరకు ఎగబడుతున్న తల్లిదండ్రులు.!

నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడా కోమటిరెడ్డి ప్రతీక్ ఉన్నత పాఠశాల లో అడ్మిషన్ల కోసం భారీగా క్యూ లైన్లు...తెల్లవారుజామునే పాఠశాల గేట్ల ముందు తల్లిదండ్రులు, విద్యార్థుల రద్దీ!కార్పొరేట్ స్కూల్స్‌కు గీటుగా,పోటీగా మారిన ప్రభుత్వ పాఠశాలపై ప్రశంసల






వెల్లువ...మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నిధులతో అభివృద్ధి చేసిన ఆధునిక విద్యా మందిరం...స్మార్ట్ క్లాసులు, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ ల్యాబ్స్‌తో విద్యార్థులకు నూతన అనుభవం...పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం -- తల్లిదండ్రుల విశ్వాసం పెరుగుతోంది...విశాలమైన క్రీడా మైదానం -- చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం...అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు -- నాణ్యమైన బోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది..నల్గొండ జిల్లా మాత్రమే కాకుండా ఇతర జిల్లాల నుంచీ భారీగా దరఖాస్తులు...ఇది ప్రభుత్వ పాఠశాల కాదు.. కార్పొరేట్ స్థాయి కు దీటైన విశ్వ విద్యాలయం.. అంటూ తల్లిదండ్రుల అభిప్రాయం...ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పెంచిన మోడల్ స్కూల్‌గా నిలిచిన కోమటిరెడ్డి ప్రతీక్ బొట్టుగూడ స్కూల్...ప్రభుత్వ విద్యకు కొత్త దిశ -- మంత్రి విజన్‌కు ఇదే నిదర్శనం.. అంటూ ప్రజల ప్రశంసలు...సీట్లు పరిమితంగా ఉండటంతో అడ్మిషన్ కోసం పోటీ తీవ్రం...ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుతూ.. నల్గొండలో విద్యా విప్లవానికి నాంది పలుకుతున్న బొట్టుగూడా కోమటిరెడ్డి ప్రతీక్ హై స్కూల్!



# ఘనమైన నివాళులు













భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతిని పురస్కరించుకొని వీ<్రూ జాతీయ నాయకులు శ్రీ మాచర్ల సైదులు మాదిగ గారి న్యాయకత్వనజరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గౌరవ శ్రీ వేముల వీరేశం అన్న గారు హాజరై జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించినారు... అనంతరం దళిత సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ గా నియమాకమైన మన గౌరవ శాసనసభ్యులు వేముల వీరశం అన్న గారికి సన్మాన సభను నిర్వహించి ఘనంగా



గజమాలతో శాలువాలతో సన్మానం చేయడం జరిగింది... వేముల పుష్పక్క గారి కళాబృందం పాటలు పాడి జగ్జీవన్ రామ్ గారికి నివాళులర్పించినారు

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్త మంజుల మాధవరెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ గారు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిరే కంటి ఏసు పాదం, లింగాల వెంకన్న, నకిరే కంటి నరేందర్,పన్నాల రాఘవరెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, మురారిశెట్టి కృష్ణమూర్తి, గాజుల సుకన్య శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు ఏర్పుల తాజేశ్వర్, చెడిపల్లి కాశీరాం, నకిరే కంటి అంజయ్య, వంటెపాక అంబేద్కర్, గోస్కొండ రమేష్, గుండ్లపల్లి నాగరాజు, ఊట్కూరు శ్రీను, గుండ్లపల్లి యాదగిరి, యాతాకుల అంజయ్య, బొంబాయి శ్రీను, మొల్గూరి సునీల్, వంటెపాక వెంకన్న, చెట్టిపల్లి భాస్కర్, మార్షల్, తదితరులు పాల్గొన్నారు...

మీ

మాచర్ల సైదులు మాదిగ

అంబేద్కర్ జగ్జీవన్ రామ్ గార్ల ఉత్సవ కమిటీ చైర్మన్





ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లాలోని హన్వాడ గ్రామంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన విజయ తెలంగాణ పార్లర్ ను మిడ్జిల్ సొసైటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారు, +వీ మధుసూదన రావు గారు, గ్రామ సర్పంచ్ మరియు ఇతర అధికారులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ లిశ్రీ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ అనేక రంగాలలో మహిళలు అభివృద్ధి చెందాలని జ వీ రేవంత్ రెడ్డీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రి బస్సు స్వకర్యం పెట్రోల్ బంకులు ఆర్ టీ సి బస్సు లీజకు మహిళా సంఘాలకు పావల వడ్డీకి రుణాలు అంతే






కాకుండా విజయ తేలంగాణ పార్లర్ అన్ని జిల్లాలలో స్థాపించడం జరుగుతుంది మహిళల అభివృద్ధి కోసం సీఎం గారు క్యాబినేటు మంత్రులు సమిష్టిగా నడిపియాడం జరుగు తున్నది వారి అడుగుజాడలలో మేము కూడ ముందు కుసాగుతాం.



119 వ జయంతి బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో బాబు జగ్జీవన్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పిస్తూ పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తు చేస్తున్న వీ = ్రా ా రాష్ట్ర కార్మిక అధ్యక్షులు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రావ్ పార్లమెంట్లో . దళితులకు 15% రిజర్వేషన్. కల్పించాలని డిమాండ్ చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ అంతేకాకుండా కార్మిక శాఖ మంత్రిగా ఉన్నత స్థాయి పదవులు చేసి ఉప ప్రధాని మంత్రిగా చేసిన జగ్జీవన్ రావు గారు వారి ఆశయ సాధనకు మనమందరము ఏకమై అని ఆశయ గుణంగా ఉండాలని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# హృదయపూర్వక కృతజ్ఞతలు



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గశీ తెలంగాణ మలిదశ ఉద్యమకారులపై తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో నమోదైన రౌడీ షీట్లను ఇటీవల రద్దు చేసినందుకు స్థానిక నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి గారిని ఈరోజు(6-4-2026) వారి నివాసంలో వ్యక్తిగతంగా కలిసి శాలువా, పూలమాల తో వారిని సత్కరించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు అదేవిధంగా గత సాధారణ ఎన్నికలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అయినా 250 గజాల ఇంటిస్థలం, ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఉద్యమకారులకు పింఛన్ మంజూరు లను కూడా వీలైనంత తొందరగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఉద్యమకారులకు మరింత చేయూతని ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత తొందరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు ఈరోజు ఎమ్మెల్యేగారిని కలిసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వద్ర వెంకటరెడ్డి, గోపిశెట్టి నరసింహ, కమతం జగదీశ్వర్ రెడ్డి, వశికర్ల వినయ్ రెడ్డి, ఎడారి రాము, వద్ది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుంటుక మధుసూదన్ రెడ్డి, రావులపాటి ఎల్లయ్య, కోనేటి శ్రీనివాస్, వద్ర రామకృష్ణారెడ్డి, ఎస్డి జావీద్





డాక్టర్ జగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులుమేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మురిసెట్టి నివేదిత లక్ష్మాధి మరియు దళిత సంఘ లీడర్లతో జగ్జీవన్ రామ్ గారికి నివాళులర్పించి పూలమాలలు వేయడం జరిగింది.



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జయంతోత్సవాల సందర్భంగా స్థానిక భువనగిరి శాసనసభ్యులు గౌరవ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారితో మేడి పాపన్న నాయకత్వంలో పనిచేస్తున్న వీ౹రూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ గారు ఎమ్మెల్యే గారితో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కొంపల్లి భాస్కర్ పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తొర్రూరులో జనౌషధి కేంద్రంతో పాటు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం




తొర్రూరులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జనౌషధి కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ప్రారంభించారు. అనంతరం తొర్రూరు వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.






# తొర్రురు మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి








అన్వేషనేత్రం ప్రతినిధి

తొర్రురు మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో పెద్దవంగర మండలం లోని కాన్వాయిగూడెం, రాజమాసింగ్ తండా, మొత్య తండా, పోచంపల్లి గ్రామాలలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన అంశంపై టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేశారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఓటమి కారణాలను లోతుగా విశ్లేషించి భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంపొందించడానికి నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలతో మరింత దగ్గరగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే, పార్టీ కార్యకర్తల కృషిని అభినందిస్తూ, కొద్దిపాటి లోపాల వల్లే ఓటమి ఎదురైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో విజయాన్ని సాధించేందుకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలపై చర్చించారు. భవిష్యత్తులో పార్టీ మరింత బలంగా ముందుకు సాగేందుకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు.

## తొర్రూరులో కళ్యాణలక్ష్మి--షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..







అన్వేషనేత్రం ప్రతినిధి

పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాల కింద చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మొత్తం 135 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 1,35,15,666 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలవడం కోసం ప్రభుత్వం కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలపై పడే వివాహ ఖర్చు భారాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు తమ కుటుంబాలను సంతోషంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో కూడా



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..

## తొర్రూరులో రైతులకు వ్యవసాయ యంత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..





పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు వ్యవసాయ పనులకు ఉపయోగపడే యంత్రాలను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. రైతుల శ్రమను తగ్గించి వ్యవసాయాన్ని ఆధునికీకరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వ్యవసాయ యంత్రాల వినియోగంతో సమయం ఆదా అవడంతో పాటు ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని పేర్కొన్నారు. కార్మికుల కొరత ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో యంత్రాల వినియోగం అత్యవసరమని చెప్పారు.. మండలంలోని చిన్న, మధ్య తరగతి రైతులు ఈ యంత్రాల ద్వారా ఎక్కువగా లాభపడతారని, రైతులు సమిష్టిగా ఉపయోగించుకునే విధంగా యంత్రాలను సంరక్షించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, వివిధ గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యంత్రాలు అందుకున్న రైతులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు..




కర్మన్ ఘాట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన సూపర్ డీజీ ప్లానెట్ షోరూం ప్రారంభోత్సవానికి ఎ.స.సలీం గారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా. షేక్. పర్వేజ్ గారు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఉస్మాన్ హల్ హాజ్రీ గారు, కాంగ్రెస్ పార్టీ నేతలు షేక్. కరీం గారు. మరియు సయ్యద్ సుల్తాన్ గారు. మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్ని మతాల ప్రజలు అధిక సంఖ్యలో త పాల్గొనీ విజయవంతం చేసినారు



# డా. బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్న ఇవ్వాలి





అన్వేషనేత్రం ప్రతినిధి

భారత ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు, ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు, సుదీర్ఘకాలం పార్లమెంట్లో సభ్యుడిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించిన యోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారికి భారతరత్నం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేయడం జరిగింది. నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డా బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ పాల్గొన్నారు ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్ మాదిగ నకిరేకల్ మండల ఉపాధ్యక్షులు చిట్టిపాక అంజయ్య మాదిగ మండల నాయకులు నకిరేకంటి వెంకటారత్నం మాదిగ చిట్టిపాక విజయేందర్ మాదిగ అలయిపాక శ్రవణ్ మాదిగ ఏర్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమ నమస్కారాలతో....

బోడ సునీల్ మాదిగ వీ౹రూ రాష్ట్ర ఉపాధ్యక్షులు .

# ఖమ్మం జిల్లా. ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో.....




అన్వేషనేత్రం ప్రతినిధి

జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత.. ఈరోజు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తగరం ఆదం మాదిగ పొట్ట పెంజర వెంకటరత్నం మహిళా మండల అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి కుక్కల రాములు తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగినది.



నకిరేకల్ :-

నకిరేకల్ పట్టణానికి చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు చిట్యాల నిర్మల గారి కుమార్తె వివాహ నిశ్చితార్థ కార్యక్రమనికి హజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన.,ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం - పుష్పక్క గారుఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



నకిరేకల్ :అన్వేషనేత్రం ప్రతినిధి

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గ పరిధిలోని చిట్యాల, నార్కెట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాలకు సంబంధించిన విద్యుత్ సమస్యల పై సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ సందర్భంగా మండలాల వారీగా విద్యుత్ సరఫరా పరిస్థితులు, పెండింగ్ సమస్యలు, మరియు వినియోగదారుల ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు..ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, ఐజు, ాూస, ాూజుజు ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు












నకిరేకల్ నియోజకవర్గం :--అన్వేషనేత్రం ప్రతినిధి

కట్టంగూర్ మండల కేంద్రంతో పాటు ముత్యాలమ్మగూడెం, పిట్టంపల్లి, ఎరసానిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించిన గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల--మాధవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.--ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :-- రైతులు తీసుకువచ్చిన ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నాం. నకిరేకల్ నియోజకవర్గంలో ×ఖూ ఆధ్వర్యంలో 50 కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నాం. మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు. గన్నీ బ్యాగులు, రవాణా, మిల్లర్లతో సమన్వయం చేసుకుంటూ వేగవంతంగా కొనుగోలు జరుగుతుంది. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు



# రైతులకు పూర్తి మద్దతు









నకిరేకల్ నియోజకవర్గం :-అన్వేషనేత్రం ప్రతినిధి-

కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామంలో ×ఖూ ఒ౹ాూజూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వచ్చిన ప్రతి గింజను వేగంగా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రైతులకు పూర్తి మద్దతు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సకాలంలో ధాన్యం కొనుగోలు చర్యలపై హామీ







నకిరేకల్ నియోజకవర్గం :-అన్వేషనేత్రం ప్రతినిధి-

కట్టంగూర్ మండలంలోని గంగదేవిగూడెం, చెర్వు అన్నారం, గార్లబాయిగూడెం, కురుమర్తి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతు, సకాలంలో ధాన్యం కొనుగోలు చర్యలపై ఆయన హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 09వ వార్డుకి చెందిన కనుకుంట్ల సుశీల గారు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన.,గౌరవ ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట

# సలీల్ అరోరాపై అందరి ఫోకస్ ఉంటుంది

### సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్

పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆర్‌సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ తెలిపాడు. జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారని, వారంతా సూపర్ ఫిట్‌గా ఉన్నారని, ఈ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పాడు. రజత్ పటీదార్ టాస్ గెలవడంతో ఆర్‌సీబీ అభిమానుల నినాదాలతో స్టేడియం దద్దరిల్లింది. దాంతో అభిమానులను ఉద్దేశించి రజత్ పటీదార్ ప్రత్యేకంగా మాట్లాడాడు. జెర్సీపై రెండో స్టార్ కోసం తమ సాయశక్తులా కృషి చేస్తామని అభిమానులకు హామీ ఇచ్చాడు. 'ఇది సీజన్ మొదటి మ్యాచ్ కాబట్టి వికెట్ ఎలా స్పందిస్తుందో చూడాలి. గత సీజన్ నుంచి మాకు చాలా సానుకూల అంశాలు ఉన్నాయి. మేము దేనినీ కాపాడుకోవాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ 2026లో కూడా మేమే విజయం సాధిస్తాం. గాయాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మా జట్టులో చాలా మంది మంచి ఆటగాళ్లు ఉన్నారు. అద్భుతమైన బ్యాకప్ ఆప్షన్స్ ఉన్నాయి.ఆటగాళ్లందరూ ఫిట్‌గా ఉన్నారు. గాయపడిన ఆటగాళ్లను మెడికల్ స్టాఫ్ నిరంతరం పర్యవేక్షిస్తుంది. మా ఫ్యాన్స్ చెప్పేది ఒక్కటే.. మాకు మద్దతు ఇస్తున్నందుకు చాలా ధన్యవాదాలు. మేం ఈసారి కూడా టైటిల్ గెలవడానికి ప్రయత్నిస్తాం. జాకోబ్ డఫ్ఫీ, అభినందన్ సింగ్ అరంగేట్రం చేస్తున్నారు.'అని రజత్ పటీదార్ పేర్కొన్నాడు.మరోవైపు టాస్ ఓడినా తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, పిచ్ తాజాగా ఉందని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ తెలిపాడు. ఈ వికెట్‌పై ముందుగా బ్యాటింగ్ చేసినా.. బౌలింగ్ చేసినా ఫరక్ పడదన్నాడు. తమ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, ప్రతీ ఒక్కరు మంచి టచ్‌లో ఉన్నారని చెప్పాడు. 'మేం టాస్ గెలిచి ఉంటే ముందుగా బౌలింగ్ ఎంచుకునేవాళ్లం. కానీ వికెట్ తాజాగా కనిపిస్తోంది. కాబట్టి ముందుగా బ్యాటింగ్ చేసినా, బౌలింగ్ చేసినా వచ్చే సమస్య ఏం లేదు. నైపుణ్యాలపై నమ్మకం ఉండాలి. ఇది ఐపీఎల్ కాబట్టి ఏదో కొత్తగా చేయాల్సిన అవసరం లేదు.

### బిగ్‌బాస్ బ్యూటీతో

# మహమ్మద్ సిరాజ్ డేటింగ్..?





టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్.. బిగ్ బాస్ ఫేమ్ మహిరా శర్మతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరూ ఒకే కాఫీ షాప్‌లో కలిసి కనిపించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ కాఫీ షాప్ నుంచి ఈ ఇద్దరూ విడివిడిగా బయటకు వచ్చినప్పటికీ, ఒకే సమయంలో అక్కడే ఉండటంతో సందేహాలు మొదలయ్యాయి. వీరిద్దరూ కలిసి క్వాలిటీ టైమ్ గడిపారని, ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ నడుస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.అయితే ఈ డేటింగ్ వార్తలపై మహమ్మద్ సిరాజ్, మహిరా శర్మ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగని ఖండించను లేదు. సిరాజ్, మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నారని వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. 2024 చివర్లోనే ఈ ప్రచారం మొదలైంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒకరినొకరు ఫాలో అవ్వడం, ఫొటోలకు లైక్ చేసుకోవడంతో ఈ పుకార్లు మొదలయ్యాయి. గతేడాది ఈ డేటింగ్ వార్తలను సిరాజ్ ఖండించాడు. అవన్నీ అవాస్తవం, నిరాధారమైనవని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టాడు. ఆ వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించాడు. మహిరా కూడా ఈ పుకార్లను ఖండించింది. తాను ఎవరితోనూ డేటింగ్‌లో లేనని, తన కెరీర్‌పై మాత్రమే ఫోకస్ పెట్టానని స్పష్టం చేసింది. కానీ ప్రతీ సెలెబ్రిటీ కపుల్ ఇలానే చెబుతుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో మహమ్మద్ సిరాజ్ గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతుండటంతో ఈ డేటింగ్ పుకార్లు మరోసారి తెరపైకి వచ్చాయి. పంజాబ్ కింగ్స్‌తో మరికాసేపట్లో ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో గుజరాత్ టైటాన్స్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న సిరాజ్.. ఈ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. జమ్మూ కశ్మీర్‌లో 1997లో పుట్టిన మహిరా శర్మ.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. సీరియల్స్‌తో యాక్టింగ్‌వైపు వచ్చింది. నాగిన్ 3 అనే సీరియల్‌లో 'చుర్భురి' పాత్రతో గుర్తింపు పొందింది. కుండలి భాగ్య, బేపనా ప్యార్ సీరియల్స్‌తో కూడా ఆమె పాపులారిటీని సొంతం చేసుకుంది. సల్మాన్ ఖాన్ హోస్ట్ చేసిన బిగ్ బాస్ హిందీ సీజన్ 13లో కంటెస్టెంట్‌గా పాల్గొని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ షోలో పరాస్ చాబ్రాతో ఆమె స్నేహం అప్పట్లో పెద్ద హాట్ టాపిక్ అయ్యింది. పంజాబీ ఇండస్ట్రీలో ఆమె ఒక టాప్ మోడల్.ముఖ్యంగా లెహంగా సాంగ్ ఆమెకు భారీ క్రేజ్ తెచ్చిపెట్టింది. ఈ పాట యూట్యూబ్‌లో 100 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది. 'కడే హా కడే నా', 'లెంబర్గిన్నీ' వంటి పంజాబీ సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. మహిరా శర్మకు ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతం ఆమె హిందీ వెబ్ సిరీస్‌లు , పంజాబీ సినిమా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA





# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు.



# 10న విడుదలవుతున్న డెకాయిట్

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా



# దురంధర్ -2 నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డా పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434